ఆంధ్రజ్యోతి
జగిత్యాల
జిల్లా వార్తలు 5★★
శుక్రవారం 4 అక్టోబరు 2024

ఇక డిజిటల్ కార్డులు..!

- ఎఫ్‌డీసీ సర్వే షురూ
- జిల్లాలో పైలెట్ ప్రాజెక్టుగా పలు ప్రాంతాలు
- నియోజకవర్గానికి రెండు చొప్పున ఎంపిక
- 1,274 కుటుంబాల నుంచి వివరాల సేకరణ
- ఈనెల 8వ వరకు సర్వే పూర్తి



అంతర్గాం ఒడ్డెర కాలనీలో డిజిటల్ ఫ్యామిలీ హెల్త్ కార్డుల సర్వేను పరిశీలిస్తున్న కలెక్టర్

జగిత్యాల, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావించిన ఫ్యామిలీ డిజిటల్ కార్డు (ఎఫ్‌డీసీ) సర్వేకు షురూ అయింది. ఈనెల 3వ తేదీ నుంచి ఈ నెల 7వ తేదీ వరకు సర్వే కొనసాగనుంది. ఇప్పటికే విధి విధానాలపై సిబ్బందికి శిక్షణ ఇచ్చి సర్వే ప్రారంభించారు. జిల్లాలో పైలెట్ ప్రాజెక్టుగా మూడు గ్రామాలు, మూడు మున్సిపల్ వార్డులను ఎంపిక చేశారు. జిల్లాలో ప్రారంభమైన సర్వేను జగిత్యాల రూరల్ మండలం అంతర్గాం ఒడ్డెర కాలనీలో జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ పరిశీలన జరిపారు.

ప్రత్యేక బృందాలు...అధికారులు

సర్వేలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బృందాలు పాల్గొంటున్నాయి. ఒక్కో బృందంలో పదకొండు మంది అధికారులు ఉంటారు. సర్వేలో ప్రధానంగా రేషన్‌కార్డు, ఆరోగ్య వ్యవసాయ సమాచారంతో పాటు మరిన్ని వివరాలు పొందుపరచనున్నారు. ప్రభుత్వ పథకాలు పొందాలంటే అన్నింటికీ ఈ కార్డే ప్రామాణికంగా మారనుంది. కార్డుపై ఉన్న క్యూఆర్‌సీ కోడ్‌ను స్కాన్ చేస్తే కుటుంబం సభ్యులు వినియోగించుకున్న ప్రభుత్వ పథకాలు, ఇతర పథకాలకు అర్హత, తదితర సమాచారం తెలియనుంది. సర్వే వివరాలను కలెక్టర్ పరిశీలించి 10వ తేదీన ప్రభుత్వానికి సమర్పించనున్నారు.

చిన్నగ్రామాల ఎంపిక...

ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వే కోసం పైలెట్ ప్రాజెక్టుగా మూడు చిన్న గ్రామాలు ఎంపిక చేయగా, మున్సిపాలిటీల్లో మూడు వార్డులను ఎంపిక చేశారు. ఒక్కో గ్రామంతో పాటు మున్సిపల్ వార్డుల్లో సైతం 150నుంచి 200 ఇళ్ల ఉన్న గ్రామాలు, వార్డులను ఎంపిక చేశారు. అది కూడా రెవెన్యూ గ్రామం అయి ఉన్న పల్లెలను ఎంచుకున్నారు. ఐదు రోజుల్లో ప్రతి ఇంటి సర్వే పూర్తి కావాలనే ఉద్దేశంతో చిన్న గ్రామాలను ఎంచుకున్నట్లు అధికారులు అంటున్నారు.

మహిళే యజమాని...

ఫ్యామిలీ డిజిటల్ కార్డులో కుటుంబ పెద్దగా మహిళే ఉండనుంది. ఇప్పటికే మెజార్టీ ప్రభుత్వ పథకాలు మహిళల పేరునే అమలు చేస్తున్నారు. ఈ క్రమంలో ఫ్యామిలీ డిజిటల్ కార్డు సైతం మహిళ పేరుపైనే ప్రభుత్వం ఇవ్వనుంది. ఈ కార్డు ఆధారంగానే ఇక రేషన్ బియ్యం అందనుందని ఓ అధికారి తెలిపారు.

సర్వే జరపనున్న గ్రామాలు, వార్డులివే...

జిల్లాలో ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వేను 1,274 కుటుంబాలలో నిర్వహిస్తున్నారు. ఇందులో కోరుట్ల నియోజకవర్గంలోని కోరుట్ల మండలం సర్వరాజ్‌పూర్, జగిత్యాల నియోజకవర్గంలోని జగిత్యాల రూరల్ మండలం అంతర్గాం ఒడ్డెర కాలనీ, ధర్మపురి నియోజకవర్గంలోని గొల్లపల్లి మండలం అబ్బాపూర్ గ్రామాలను ఎంపిక చేశారు. సర్వరాజ్‌పూర్‌లో 150 కుటుంబాలు, అంతర్గాం ఒడ్డెర కాలనీలో 159 కుటుంబాలు, అబ్బాపూర్‌లో 180 కుటుంబాలల్లో సర్వే జరుపుతున్నారు. అదేవిదంగా కోరుట్ల మున్సిపాలిటీలోని 18వ వార్డులో 321 కుటుంబాలు, జగిత్యాల మున్సిపాలిటీలోని 9వ వార్డులో 200 కుటుంబాలు, ధర్మపురి మున్సిపాలిటీలోని 4వ వార్డులో 264 కుటుంబాలల్లోసర్వే నిర్వహిస్తున్నారు.

పకడ్బందీగా ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వే



జిల్లాలో పకడ్బందీగా ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వేను నిర్వహిస్తున్నాము. సర్వేలో భాగంగా ఎంపిక చేయబడ్డ గ్రామాలు, వార్డులలో ఇంటింటికీ వెళ్లి అధికారులు వివరాలు సేకరిస్తున్నారు. కుటుంబ వివరాలు పక్కాగా నమోదు చేస్తు న్నాము. ఎలాంటి తప్పులు లేకుండా సర్వే పూర్తి చేయడానికి అవసరమైన జాగ్రత్తలు తీసుకుంటున్నాము.

- సత్య ప్రసాద్, కలెక్టర్

పంటను రక్షించేందుకు రైతన్న పాట్లు

సారంగాపూర్, అక్టోబరు, 3: ఆరుగాలం కష్టపడి పంట చేతి కందే సమయంలో అడవి జంతువుల దాడి నుంచి తమ పంటను రక్షించేందుకు రైతన్న అరి గోస పడుతున్నారు. సారంగాపూర్ మండలంలోని పోతారం గ్రామానికి చెందిన రైతు మామిడి చిన్నన్నకు పోతారం శివారులో తనకున్న రెండెకరాల పొలంలో వరి సాగు చేశారు. . ప్రస్తుతం పంట చేతికందే సమయంలో అడవి పందులు తనపొలం పై దాడి చేస్తూ తీవ్ర నష్టం కలిగిస్తున్నాయి. దీంతో రైతు రాత్రి సమయంలో పొలం వద్దనే కట్టెలతో నిప్పు పెట్టి, పొలం వద్దనే నిద్రిస్తూ కావలి కాస్తున్నాడు.

ఎమ్మెల్యే పరామర్శ

రాయికల్, అక్టోబరు 3: మండలంలోని అల్లీపూర్ గ్రామ నాయకుడు కూనమల్ల ప్రకాశ్ గుండెపోటుతో మరణించగా జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ గురువారం వారి పార్థివదేహానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన వెంట పీఏసీఎస్ చైర్మన్ రాజలింగం, మాజీ మండల కో ఆప్షన్ సభ్యుడు ముఖీద్, ప్రవీణ్, శివ కుమార్, సురేష్, జగదీశ్, రత్నాకర్‌రావు, జహంగీర్, నాయకులు పాల్గొన్నారు.

సర్వేలో వివరాలు పక్కాగా నమోదు చేయాలి

అధికారులతో కలెక్టర్ సత్యప్రసాద్

జగిత్యాలరూరల్, అక్టోబరు 3 : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డిజిటల్ హెల్త్‌కార్డులో కుటుంబ వివరాలు పక్కాగా నమోదుచేయాలని కలెక్టర్ సత్యప్రసాద్ అన్నారు. జిల్లాలో మొదటి గ్రామంగా ఎంపికైన జగిత్యాల రూరల్ మండలంలోని అంతర్గాం ఒడ్డెరకాలనీలో సర్వేలో కలెక్టర్ స్వయంగా పాల్గొని సర్వేను పరిశీలించారు. అనంతరం ఇండ్లను పరిడ శీలిస్తూ కుటుంబం నిర్ధారణ వివరాల నమోదు ప్రక్రియను వేగవంతంగా తప్పులు లేకుండా పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. ఈకార్యక్రమంలో ఆర్డీవో మధుసూధన్, ఎంపీడీవో రమాదేవి, ఎంపీవో రవిబాబు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



వీడియో కానరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్, అధికారులు

కలెక్టర్, అధికారులతో సీఎం వీడియో కాన్ఫరెన్స్

జగిత్యాల: కలెక్టర్ సత్యప్రసాద్‌తో పాటు ఇతర అధికారులతో గురువారం హైద్రాబాద్ నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పట్టణంలోని సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్‌కు కలెక్టర్, ఇతర అధికారులు హాజరయ్యారు. వానాకాలం సీజన్‌లో సాగు చేసిన వరి ధాన్యం సేకరణ, కొనుగోలు కేంద్రాల ఏర్పాటు, నిర్వహణ, సన్న బియ్యానికి క్వింటాలుకు అదనంగా రూ. 500 బోనస్, దసరా లోగా టీచర్ల పోస్టులకు ఎంపికయిన అభ్యర్థులకు నియామక పత్రాల పంపిణీ తదితర అంశాలపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాంబాబు, పలు ప్రభుత్వ శాఖలకు చెందిన పలువురు అధికారులు పాల్గొన్నారు.

దసరా నవరాత్రోత్సవాలకు ఏర్పాట్లు చేయాలి

మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి



ఏర్పాట్లను పరిశీలిస్తున్న జ్యోతి

జగిత్యాల క్రైం, అక్టోబరు 3 :దసరా నవరాత్రోత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని జంబి గద్దె ప్రాంతంలో దసరా నవరాత్రుల ఏర్పాట్లను గురువారం జ్యోతి పరిశీలించారు. మున్సిపల్ అధికారులకు పలు సూచనలు చేశారు. బతుకమ్మ ఉత్సవాలు ప్రారంభమైన దృష్ట్యా పారిశుధ్య పనులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. కమిషనర్ సమ్మయ్య ఉన్నారు.

ప్రజల సౌకర్యార్థం మాస్టర్ ప్లాన్‌లో మార్పులు

పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి



మాస్టర్ ప్లాన్‌ను పరిశీలిస్తున్న జీవన్ రెడ్డి

రాయికల్, అక్టోబరు 3: రాయికల్ మున్సిపాలిటీగా ఏర్పడిన తరుణంలో రూపొందించిన మాస్టర్ ప్లాన్‌తో నిర్మాణాల్లో ఇబ్బందులు తలెత్తుతున్నాయని, ప్రజల సౌకర్యార్థం మాస్టర్ ప్లాన్‌లో మార్పులు చేపట్టనున్నట్లు పట్టభద్రుల ఎమ్మెల్సీ టి.జీవన్ రెడ్డి అన్నారు. ఇంటి నిర్మాణంలో ఇబ్బందులు ఎదురవుతున్న సమస్యలను ఎమ్మెల్సీ దృష్టికి చేరగా, రాయికల్ మున్సిపల్ కార్యాలయాన్ని గురువారం సందర్శించి మాస్టర్ ప్లాన్‌ను పరిశీలించారు. నివాస యోగ్యానికి ఉన్న ప్లాట్‌లలో బఫర్ జోన్ పేరుతో మాస్టర్ ప్లాన్‌లు ఎలా కేటాయించారని కమిషనర్ జగదీశ్వర్, టౌన్ ప్లానింగ్ అధికారి ప్రవీణ్‌ను ప్రశ్నించారు. మాస్టర్ ప్లాన్ మార్పు నకు మున్సిపల్ కౌన్సిల్‌లో తీర్మానం చేపట్టామని, గతంలోని ప్రభుత్వానికి నివేదిక అందించామన్నారు. ఇంటి నిర్మాణాలకు గత గ్రామ పంచాయతీలోనే కొనుగోలు చేసిన ఇళ్ల స్థలాల్లో మున్సిపాలిటీ ప్రకటనతో రాయికల్ పట్టణ పరిధిలో మాస్టర్ ప్లాన్ పేరుతో ఇండస్ట్రియల్, గ్రీన్ బెల్ట్, ట్రాన్స్‌పోర్ట్, కమ్యూని కేషన్, వాటర్ బాడీస్ జోన్‌ల ఏర్పాటుతో ప్రజలకు ఇంటి అనుమతులు పొందలేక ఇబ్బందులు పడుతున్నారని, ఇంటి అనుమతుల్లో ఇబ్బందులు లేకుండా మాస్టర్ ప్లాన్‌ను రూపొందించాలన్నారు. గతంలో మాస్టర్ ప్లాన్ మార్పుకు ప్రతిపాదించిన తీర్మాన పత్రాలను అందిస్తే ప్రభుత్వానికి నివేదిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు, కౌన్సిలర్ మ్యాకల అనురాధరమేష్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు మ్యాకల రమేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోపి రాజరెడ్డి, నాయకులు కొయ్యాడి మహిపాల్‌రెడ్డి, ఎద్దండి దివాకర్, బాపురపు నర్సయ్య, హనుమాన్ ఆలయ చైర్మన్ దాసరి గంగాధర్, కడకుంట్ల నరేష్, ఇంతియాజ్, మండ రమేష్, రాజీవ్, శివ పాల్గొన్నారు.

మంత్రి సురేఖ వ్యాఖ్యలు సరికాదు

జడ్పీ మాజీ చైర్ పర్సన్ దావ వసంత


జగిత్యాల క్రైం, అక్టోబరు 3 :మంత్రి కొండ సురేఖ వ్యాఖ్యలు సరికాదని అని జడ్పీ మాజీ చైర్ పర్సన్ దావ వసంత పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో గురువారం వసంత విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. మహిళా మంత్రులను అడ్డం పెట్టుకుని బీఆర్ఎస్‌పై సీఎం రేవంత్ రెడ్డి మాటలతో దాడులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. బతుకమ్మ పండుగ ప్రారంభ రోజే లేని పోని మాటలు మాట్లాడిన సురేఖ తక్షణమే కేటీఆర్‌కు బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. సురేఖలాంటి మహిళలు రాజకీయాల్లో ఉన్నారంటే బాధగా ఉందన్నారు. కాంగ్రెస్ పాలన వైఫల్యాలను పక్కదోవ పట్టించేందుకు సీఎం చిల్లర రాజకీయాలకు తెరలేపుతున్నారన్నారు. మంత్రి హోదాలో ఉండి సినిమా పరిశ్రమను కించపరిచేలా మాట్లాడడం సంస్కారహీనమన్నారు. హైడ్రా పేరుతో పేదల ఇండ్లను కూలుస్తున్నారన్నారు. రాజకీయంగా ఎదురుకోలేకనే ఇటువంటి నీచ సంస్కృతికి దిగజారుతున్నారన్నారు. రాష్ట్ర మహిళా కమిషన్ తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో జగిత్యాల, రాయికల్ మాజీ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్లు శీలం ప్రియాంక, ఉదయశ్రీ, రాయికల్ మండల మహిళ అధ్యక్షురాలు స్పందన ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న దావ వసంత

అభివృద్ధి ప్రదాత 'జువ్వాడి'

- మచ్చలేని నాయకుడు రత్నాకర్ రావు
- గ్రామ సర్పంచ్ నుంచి మంత్రి వరకు..
- నేడు జువ్వాడి కాంస్య విగ్రహావిష్కరణ



జువ్వాడి రత్నాకర్ రావు

కోరుట్ల, అక్టోబరు 3 : నిజాయితీకి మారుపేరుగా నిలిచిన రాజకీయ నాయకుడు జువ్వాడి రత్నాకర్‌రావు. ప్రజల గుండెల్లో శాశ్వతంగా రత్నాకర్ రావు సాబుగా చిరకాల ముద్ర వేసుకున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సుపరిచుతుగా ఉన్న రత్నాకర్‌రావు వైఎస్ఆర్ కేబినెట్‌లో దేవాదాయ ధర్మాదాయ, స్టాంప్ అండ్ రిజిస్ట్రేషన్ మంత్రిగా పనిచేశారు. సర్పంచ్‌గా రా ణించిన జువ్వాడి రత్నాకర్‌రావు ఎమ్మెల్యే స్థాయికి ఎదిగి రాష్ట్ర కేబినెట్‌లో స్థానం సాధించి ఉత్తర తెలంగాణ చరిత్రలో నిలిచాడు. ధర్మపురి మండల తిమ్మాపూర్ గ్రామానికి చెందిన రత్నాకర్‌రావు బుగ్గారం నియోజకవర్గం నుంచి పాతినిధ్యం వహించాడు.

●సర్పంచ్ నుంచి మంత్రి స్థాయికి..

గ్రామ పంచాయతీ నుంచి మంత్రి వరకు మచ్చ లేని నాయ కుడిగా రత్నాకర్ రావు పేరు ప్రఖ్యాతులు తెచ్చుకున్నారు. మొదట 1966లో తన స్వగ్రామం తిమ్మాపూర్ గ్రామ సర్పంచ్‌గా తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభిం చిన జువ్వాడి ధర్మపురి ప్రాశ్చ కళాశాల అధ్యక్షుడిగా కొనగాసాగారు. మొదటిగా 1989లో బుగ్గారం ఎమ్మెల్యేగా గెలిచి వ్యవసాయ విశ్వవిద్యాలయ పాలక మండలి సభ్యులుగా ఇటు నియోజకవర్గంతో పాటు అటు రైతాంగానికి ఎనలేని సేవలం దించారు. మొత్తం మూడు పర్యాయాలు ఎమ్మెల్యేగా పని చేసిన ఆయన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో దేవాదాయ, స్టాంపులు రిజిస్ట్రేషన్ల శాఖ మంత్రిగా ప్రజలకు సేవలు అందించారు. సమితి అధ్యక్షుడిగా ఉన్నపుడు తన నిజాయితీకి బహుమతిగా సర్పంచు అందరూ కలిసి కారును బహుకరించారు. నాటి బుగ్గారం నియోజకవర్గంలో కోరుట్ల పట్టణంలో ముందెన్నడూ లేని విధంగా నిధులు తెప్పించి అభివృద్ధి పనులు పూర్తి చేయించి అందరిచే శభాష్ అనిపించుకున్నారు.

●రత్నాకర్‌రావు చేసిన అభివృద్ధి పనులు..

రత్నాకర్‌రావు మంత్రిగా ఉన్నపుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఆలయాల్లో దూప దీప నైవేద్యాల పథకంలో అర్చకులకు ప్రతి నెల వేతనాలు ఇప్పించారు. భూములు, ఇళ్ల కొనుగోళ్లలో రిజిస్ట్రేషన్ ఛార్జీల్లో మహిళలకు ఒక శాతం తగ్గించారు. మహిళా సంఘాలకు పావలా వడ్డీతో రుణాలు మంజూరు చేయించారు. అప్పటి ఉమ్మడి రాష్ట్ర సీఎం స్వర్గీయ రాజశేఖర్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా రాష్ట్రంలో రెండు పశువైద్య కళాశాలలు మంజూరు చేశారు. అందులో మొదటిది ముఖ్యమంత్రి వైఎస్ఆర్ తన నియోజకవర్గంలో ఏర్పాటు చేసుకోగా రెండోది కోరుట్ల పట్టణంలో ఏర్పాటు చేయడంతో రాత్నాకర్‌రావు కృషి ఎనలేనిది. జువ్వాడి. పట్టు బట్టి పశువైద్య కళాశాల మంజూరు చేయించడమే కాకుండా భవన నిర్మాణ పనులను కూడా చేపట్టారు. అదే క్రమంలో కోరుట్లలో పాలిటెక్నిక్ కళాశాల, రిజి స్ట్రేషన్ కార్యాలయం, రెవెన్యూ కార్యాలయాలతో పాటు తాగు నీటి సమస్య శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. 30 పడకల ఆసుపత్రి, జూనియర్ కళాశాల భవనం, రవాణ శాఖ కార్యాలయం, ఎంఆర్‌వో, ఎంపీడీవో, ఈ ఆర్వో కార్యాలయాలకు స్వంత భవనాలు మంజూరు చేసి నిర్మాణానికి కృషి చేశారు. వెంకటేశ్వర స్వామి అలయం పునరుద్ధరణ, టీటీడీ కళ్యాణ భవనం, షాదీ ఖానాలతో పాటు నియోజకవర్గంలో పలు కుల సంఘాలకు కమ్యూనిటీ హాళ్లు మంజూరు చేసిన ఘనత జువ్వాడికి దక్కింది. రాష్ట్రంలో మరెక్కడా లేని రీతిలో నిరుపేదలకు 5 వేల ఇండ్లు మంజూరు చేయించారు. స్వర్గీయ రత్నాకర్‌రావు చేసిన సేవలకు కృతజ్ఞతగా, ఆయన జయంతి సందర్భంగా కోరుట్ల పశు వైద్య కళాశాల ఎదురుగా రత్నాకర్‌రావు కాంస్య విగ్రహాన్ని పలువురు మంత్రుల చేతుల మీదుగా నేడు ఆవిష్కరించనున్నారు.

●నేడు విగ్రహావిష్కరణ : హాజరవుతున్న మంత్రులు

మాజీ మంత్రి రత్నాకర్‌రావు జయంతి సందర్భంగా కోరుట్ల పట్టణంలో ఆయన కాంస్య విగ్రహావిష్కరణకు ఏర్పాట్లు జరు గుతున్నాయి. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, దామోదర రాజనర్సింహలతో పాటు ఎమ్మెల్యే, ఎంపీలు హాజరు కానున్నారు. ఆయన కుమారులు జువ్వాడి నర్సింగరావు, కృష్ణారావు ఆధ్వర్యంలో మున్సిపల్ అధి కారులు విగ్రహావిష్కరణకు సంబంధించి ఏర్పాట్లు చేస్తున్నారు.

విగ్రహావిష్కరణను విజయవంతం చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న జువ్వాడి కృష్ణారావు

పట్టణంలోని పశువైద్య కళాశాల వద్ద మాజీ మంత్రి జువ్వాడి రత్నాకర్ రావు విగ్రహావిష్కరణను విజయవంతం చేయాలని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు కోరారు. గురువారం పట్టణంలోని జువ్వాడి భవనంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర మంత్రిగా ఉన్న సమయంలో ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేసిన రత్నాకర్ రావు విగ్రహావిష్కరణకు విచ్చేస్తున్న మంత్రులకు కాంగ్రెస్ నాయకులు ఘన స్వాగతం పలకాలని కోరారు. కాంగ్రెస్ నాయకులు రాజం, మహిపాల్ రెడ్డి, సత్యనారాయణ, రిజ్వాన్ పాల్గొన్నారు.

క్రికెట్ పోటీల్లో ఫైనల్‌కు చేరిన ఉమ్మడి జిల్లా జట్టు

కరీంనగర్ స్పోర్ట్స్, అక్టోబరు 3: హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వరంగల్‌లో నిర్వహిస్తున్న అంతర్ జిల్లా అండర్-19 రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీల్లో ఉమ్మడి కరీంనగర్ జట్టు ఫైనల్‌కు చేరింది. గురువారం సెమీ ఫైనల్‌లో నిజామాబాద్‌తో తలపడిన ఉమ్మడి జిల్లా జట్టు విశేష ప్రతిభ చాటి ఫైనల్‌కు చేరింది. టాస్ గెలిచి బ్యాటింగ్ చేసిన కరీంనగర్ జట్టు 46.3 ఓవర్లలో 165 పరుగులు చేసి ఆల్‌అవుట్ అయింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన నిజామాబాద్ జట్టు 32.3 ఓవర్లలో 102 పరుగులకు ఆల్ అవుట్ అయింది. కరీంనగర్ జట్టు నుంచి విగ్నేష్ 59 పరుగులు, ఈ తక్షిల్ 38 పరుగులు చేయగా విగ్నేష్ మూడు వికెట్లు, అన్వేష్, అశిష్‌రెడ్డి, రుత్విక్ చెరి రెండు వికెట్లు తీశారని జిల్లా జట్టు మేనేజర్, జిల్లా క్రికెట్ సంఘం ఉపాధ్యక్షుడు పి మనోహర్‌రావు తెలిపారు. జట్టును జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు వి ఆగమ్‌రావు, ఎన్ మురళీధర్‌రావు, సంఘం సభ్యులు అజిత్‌కుమార్, విద్యాసాగర్ రావు, శ్రవణ్‌కుమార్ అభినందించారు.



పట్టణ పురవీధుల్లో హంస వాహనంపై ఊరేగుతున్న అమ్మవారు



శైలపుత్రి అలంకారంలో భక్తులకు దర్శనమిస్తున్న అమ్మవారు

రాజన్న క్షేత్రంలో

దేవీ నవరాత్రోత్సవాలు ప్రారంభం

వేములవాడ కల్చరల్, అక్టోబరు 3: వేములవాడ రాజరాజేశ్వరస్వామి వారి క్షేత్రంలో దేవీ నవరాత్రోత్సవాలు ప్రారంభమయ్యాయి. అధికారులు ఆలయాన్ని తీరొక్క పూలతో అందంగా అలంకరించారు. ఆలయ అర్చకులు ఉదయం ప్రత్యేక పూజ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. అనంతరం స్వామి వారికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, పరివార దేవతామూర్తులతో పాటుగా రాజరాజేశ్వరీ అమ్మవారికి లలితా సహస్రనామ సహిత చతుషష్టి పూజలను నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా మొదటి రోజున రాజరాజేశ్వరీదేవి అమ్మవారు శైలపుత్రి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా రాజన్న ఆలయ ఈవో వినోద్‌రెడ్డి అమ్మవారి ప్రత్యేక పూజలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. వారి వెంట సూపరింటెండెంట్ తిరుపతిరావు తదితరులు ఉన్నారు.

● హంస వాహనంపై అమ్మవారి ఊరేగింపు

వేములవాడ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలో సాయంత్రం అమ్మవారిని పెద్దసేవపై హంసవాహనంలో నిలిపి పట్టణ వీధులగుండా ఊరేగించారు. భక్తులు దర్శించుకుని తరించారు. అమ్మవారి ఊరేగింపునకు ముందు రాజన్న ఆలయ ఈవో వినోద్‌రెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఏనుగు మనోహర్‌రెడ్డి పాల్గొని పెద్ద సేవలో పాల్గొన్నారు. రాజన్న ఆలయంలో ఔట్ సోర్సింగ్‌లో విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి బీజేపీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ సాంప్రదాయ దుస్తులను అందజేశారు.

ధర్మపురి, కొండగట్టులో..

ధర్మపురి: ధర్మపురి లక్ష్మీనృసింహస్వామి, అనుబంధ శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయాల్లో దేవీ నవరాత్రోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. లక్ష్మీనృసింహస్వామి, రామలింగేశ్వర స్వామి ఆలయాల్లో ఆలయ వేదపండితులు బొజ్జ రమేష్‌శర్మ, సామవేద పండితులు భరత్ శర్మ, వేద పారాయణదారు పాలెపు ప్రవీణ్ కుమార్ వేద బ్రాహ్మణుల మంత్రోచ్ఛరణల మధ్య కలశ స్థాపనలు, విశ్వక్సేన పూజలు, దీపారాధన కార్యక్రమాలు నిర్వహించారు. శివాలయంలో ఉదయం వేద బ్రాహ్మణులు, రుత్వికులచే మహా సంకల్పం, పృథ్వీ, కలశ, గణపతి పూజ, మండల పూజలతో ప్రధాన కలశ స్థాపనలు నిర్వహించారు. మొదటి రోజు అమ్మ వారు శైలపుత్రి రూపంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. సాయంత్రం లక్ష్మీ నృసింహ స్వామి వారలను అశ్వ వాహనంపై పుర వీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. నవదుర్గ సేవా సమితి ఆధ్వర్యంలో టీటీడీ కళ్యాణ మండపంలో, తిమ్మాపూర్ సీతా రామచంద్రస్వామి ఆలయంలో, ఒజ్జలవారి వీధిలో, నేరెళ్లలో నవరాత్రులు ప్రారంభం అయ్యాయి. కార్యక్రమంలో సూపరింటెండెంట్ కిరణ్, సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



ధర్మపురి క్షేత్రంలో శైలపుత్రి రూపంలో అమ్మవారు



కొండగట్టులో బాలత్రిపుర సుందరీదేవిగా అమ్మవారు

మల్యాల: కొండగట్టు అంజన్న సన్నిధిలో దుర్గాదేవి శరన్నవరాత్రులు ప్రారంభమయ్యాయి. మొదటి రోజు అమ్మవారు బాలత్రిపుర సుందరీదేవి అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఆలయ స్థానాచార్యులు కపీందర్, ప్రధానర్చకులు రామకృష్ణ, జితేంద్రప్రసాద్, రఘు, అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

కొండగట్టులో మళ్లీ తలానీలాల టెండర్లు

● 17న నిర్వహణకు ఏర్పాట్లు

● తక్కువ వేలం రావడమే కారణం

మల్యాల, అక్టోబరు 3: కొండగట్టు ఆంజనేయ స్వామి పరిధిలో తలానీలాలు పోగు చేసుకునేందుకు మరోసారి టెండర్లు నిర్వహించనున్నారు. నాలుగోసారి సోమవారం నిర్వహించిన వేలం ప్రక్రియ దాదాపు ఖరారు అయ్యే క్రమంలో తక్కువ వేలం వచ్చిందని అధికారులు మరో సారి నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నారు. హైదరాబాద్‌లోని దేవాదాయ కమిషనర్ కార్యాలయంలో పలుమార్లు ఈ-టెండర్, సీల్డ్ టెండర్ కం బహిరంగ వేలం నిర్వహించారు. మార్కెట్‌లో ధరలు లేవనే సాకుతో టెండర్ పెంచకుండా వస్తున్న టెండర్‌దారులు సోమవారం నిర్వహించిన వేలంలో ఏడాది కాలపరిమితికి గాను కేవీఎస్ ఎంటర్‌ప్రైజెస్ రూ.1.76కోట్లు హెచ్చు పాట పలికింది. దీంతో ఖరారు చేయడానికి గాను అనుమతి కోసం కమిషనర్‌కు నివేదించగా తక్కువ వేలం వచ్చిందని, రెండేళ్ల క్రితం రూ.3.64 కోట్లు పలికిన టెండర్ ప్రస్తుతం రెండు కోట్లు దాటకపోవడంతో మరో సారి నిర్వహించాలని కమిషనర్ ఆదేశించడంతో సోమవారం నాటి టెండర్‌ను రద్దు చేశారు. తలనీలాల టెండర్ పెరగకుండా తక్కువ ధరలు పలుకడానికి ఒక్క ప్రాంతం నుంచి టెండర్‌దారులు వస్తుండడమే కారణమని తెలుస్తుండడంతో అధికారులు చర్యలు తీసుకున్నారు. ఈ నెల 17న టెండర్లు నిర్వహించడానికి అధికా రులు ఏర్పాట్లు చేస్తున్నారు. అలాగే దేవస్థానం ఆధ్వర్యంలో గతంలో పోగు చేసిన తలనీలాలకు సైతం టెండర్ 17న నిర్వహించనున్నారు.

దసరా తర్వాత డిగ్రీ కళాశాలల నిరవధిక బంద్

గణేశ్‌నగర్, అక్టోబరు 3: రాష్ట్ర అసోసియేషన్ నిర్ణయం మేరకు దసరా తర్వాత డిగ్రీ కళాశాలల నిరవధిక బంద్‌కు పిలుపునిస్తున్నట్లు శాత వాహన యూనివర్సిటీ ప్రైవేట్ డిగ్రీ, పీజీ మేనేజ్‌మెంట్ అసోసియేష న్(సుప్మా) ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఎం.వేంకటేశ్వర్‌రావు, ప్రధాన కార్య దర్శి శ్రీపాద నరేష్ తెలిపారు. గురువారం వారు మాట్లాడుతూ రెండు సంవత్సరాలుగా రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల కాలేదన్నారు. ప్రస్తుత ప్రజా ప్రభుత్వంలో కూడా ఉన్నత విద్య పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందన్నారు. ఫీజు బకాయిల గురించి ఎన్నిసార్లు మంత్రులు, అధికార్ల చుట్టూ తిరిగినా ముఖ్యమంత్రిని కలుద్దామని ప్రయత్నించినా కనీసం సమయం ఇవ్వకపోవడం బాధాకరమన్నారు. దసరాలోపు ఫీజు బకాయిలు చెల్లించాలని కోరారు. బకాయిలపై ముఖ్యమంత్రి నుంచి స్పష్టమైన హామీ వచ్చేవరకు శాతవాహన యూనివర్శిటీ పరిధిలోని అన్ని ప్రైవేటు డిగ్రీ కళాశాలలు తెరవకూడదని నిర్ణయించామని తెలిపారు.

శ్రీరాంసాగర్‌కు 8,525 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో

జగిత్యాల, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి): శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు గురువారం 8,525 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వచ్చి చేరుతోంది. ప్రాజెక్టులో ప్రస్తుతం 80.501 టీఎంసీల నీరు నిల్వ ఉంది. మిషన్ భగీరథ, సాగు నీటి కాలువలు, ఇతర అవసరాలకు 8,525 క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు.

రూ.7,350 పలికిన పత్తి ధర

జమ్మికుంట, అక్టోబరు 3: జమ్మికుంట వ్యవసాయ మా ర్కెట్లో క్వింటాల్ పత్తి ధర 7,350 రూపాయలు పలికింది. గురువారం మార్కెట్ యార్డుకు 21మంది రైతులు 82క్విం టాళ్ల విడి పత్తి, 34మంది రైతులు 58క్వింటాళ్ల గోనె సంచుల్లో విక్రయానికి తీసుకువచ్చారు.

క్రైం కార్నర్

మృతదేహం కోసం గాలింపు

- సొంత బావే హంతకుడు?

కథలాపూర్, అక్టోబరు 3: మండలంలోని చింతకుంటకు చెందిన నేతుల మల్లేశ్ అదృశ్యమైన ఘటనలో మిస్టరీ వీడినట్లు తెలిసింది. సొంత బావే మరి కొందరితో కలిసి హతమార్చినట్లు పోలీసుల విచారణలో ఒప్పుకున్నట్లు సమాచారం. మల్లేశ్‌ను చంపిన అనంతరం వరదకా లువలో మృతదేహాన్ని పడేసిన నేపథ్యంలో గురువారం ఎస్సై నవీన్ ఆధ్వర్యంలో జాలర్లతో అన్వేషణ కొనసాగించారు. దుంపెట శివారు నుంచి తక్కళ్లపల్లి, దమ్మన్నపేట మీదుగా రాంపూర్ పంపు హౌజ్ దాకా జాలర్లతో వెతికినా ఫలితం లేకుండా పోయింది. వరద కాలువ పక్కన ఉన్న చెట్లకు ఎక్కడైనా తగిలి మృతదేహం నిలిచిపోయి ఉంటుందనే అనుమానంతో వెతికారు. మంగళవారం అర్ధరాత్రి మల్లేశ్‌తో కలిసి తన బావ మరి కొందరు మద్యం తాగగా అక్కడే మాటా మాటా పెరిగి ఇద్దరి మధ్య తోపులాట జరిగినట్టు తెలిసింది. అదే క్రమంలో పక్కనే ఉన్న వరద కాలువలో పడేసినట్టు మృతుడి బావ అంగీకరించాడని తెలుస్తోంది. మృతదేహం కోసం పోలీసులు వరద కాలువ ప్రవాహాన్ని తగ్గించి గాలింపు చేపట్టారు.

అన్నను చంపిన తమ్ముడి అరెస్ట్

- వివరాలు వెల్లడించిన డీఎస్పీ రఘుచందర్

జగిత్యాలరూరల్, అక్టోబరు 3: జగిత్యాల రూరల్ మండలం అంతర్గాంలో ఈనెల 1న నన్నపునేని విద్యాసాగర్‌ను చంపిన తమ్ముడు నన్నపునేని విక్రమ్‌రాజ్‌ను గురువారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు జగిత్యాల డీఎస్పీ రఘుచందర్ తెలిపారు. గురువారం జగిత్యాల రూరల్ స్టేషన్‌లో డీఎస్పీ రఘుచందర్ విలేకర్ల సమావేశంలో హత్య వివరాలు వె ల్లడించారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మృతుడు విద్యాసాగర్, తమ్ముడు విక్రమ్‌రాజుకు కొన్ని రోజులుగా భూవివాదాలు నడుస్తున్నాయి. ఈ క్రమంలో ఫే తగాదాలను మనసులో పెట్టుకొని ఎలాగైనా విద్యాసాగర్‌ను అంతమొందించాలని విక్రమ్‌రాజు పథకం రూపొందించాడు. ఈక్రమంలో ఈనెల 1న తన ఇంటి సమీపంలో పాత పగలు మనసులో పెట్టుకొని వాగ్వివాదానికి దిగాడు. మాటా మాటా పెరిగి విద్యాసాగర్ తలపై తమ్ముడు విక్ర మ్‌రాజు రోకలిబండతో బలంగా దాడి చేయడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. సంఘటన స్థలాన్ని పరిశీలించిన పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. జగిత్యాల రూరల్ సీఐ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఎస్సై సధాకర్ తన సిబ్బందితో గాలింపు చర్యలు చేపట్టగా అంతర్గాం శివారులో నిందితుడు విక్రమ్‌రాజును మధ్యాహ్నం సమయంలో పట్టుకున్నారు. నిందితుడిని పట్టుకున్న రూరల్ సీఐ కృష్ణారెడ్డిని, ఎస్సై సధాకర్‌ను, పోలీస్ సిబ్బందిని డీఎస్పీ రఘుచందర్ అభినందించారు.

ఆలయంలో చోరీ

- వెండి, బంగారు ఆభరణాలను ఎత్తుకెళ్లిన దొంగలు

జగిత్యాలరూరల్, అక్టోబరు 3: జగిత్యా ల రూరల్ మండలంలోని బాలపల్లి గ్రామంలో గల రాజరాజేశ్వర దేవాల యంలో గురువారం గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. ఆలయంలోని కిలో వెండి నాగభరణం, అరతులం వెండి, అరతులం బంగారు చైన్ ఎత్తుకెళ్లినట్లు గ్రామస్థులు తెలిపారు. వారి ఫిర్యాదు మేరకు జగిత్యాల రూరల్ ఎస్సై సధాకర్ సంఘటన స్థలాన్ని పరిశీలించి వివరాలు అడిగి తెసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

యువకుడి ఆత్మహత్య

గంభీరావుపేట, అక్టోబరు 3: గంభీరావుపేట మండలం బరిగెల గూడెం కాలనీకి చెందిన శనిగరపు జీవన్ (31) అనే యువకుడు గురువారం ఆత్మహత్య చేసుకున్నాడు. గ్రామ సమీపాన గల వ్యవసాయ బీడు భూమిలో చెటుకు ఉరి వేసుకున్నాడు. వివరాలు ఇలా ఉన్నాయి.. జీవన్ గత కొంత కాలంగా షుగర్ వ్యాధిలో బాధపడుతున్నాడు. చికిత్స తీసుకున్నా నయం కాలేదు. తరుచూ వ్యాధి తీవ్రతపై బాధపడుతూ జీవన్ ఇంట్లో చెప్పుకునేవాడు. వ్యాధి ప్రబావాన్ని తట్టుకోలేక నిత్యం మనస్తాపం చెందేవాడు. గురువారం ఉదయం టీ తాగి వస్తానని చెప్పి జీవన్ తిరిగి ఇంటికి రాలేదు. దీంతో ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు వెతుకుతుండగా, గ్రామ సమీపాన ఉన్న ఓ బీడు భూమిలో చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. జీవన్ తండ్రి శంకర్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ శివకుమార్ తెలిపారు.

రేషన్ బియ్యం పట్టివేత

కోల్‌సిటీ, అక్టోబరు 3: గోదావరిఖని గంగానగర్ గోదావరి వంతెన వద్ద గురువారం రేషన్ బియ్యం తరలిస్తున్న రెండు ఆటోలను రామగుండం టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. గోదావరిఖని నుండి ఆటోలో మంచిర్యాల వైపునకు బియ్యం తరలిస్తున్నారని సమాచారం మేరకు పోలీసులు తనిఖీలు జరిపారు. ఆటోలో ఉన్న 8.5క్వింటాళ్ల బియ్యాన్ని స్వాధీనపర్చుకుని ఆటోలను సీజ్ చేశారు. బియ్యం తరలిస్తున్న తూర్పాటి ప్రకాష్, చింతల చిన్నలను అదుపులోకి తీసుకున్నారు. పౌరసరఫరాల శాఖ అధికారి రవీందర్‌రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు వన్‌టౌన్ పోలీసులు తెలిపారు.

చికిత్స పొందుతూ సాఫ్ట్‌వేర్ ఉద్యోగి మృతి



అవినాష్(ఫైల్)

ఎల్లారెడ్డిపేట, అక్టోబరు 3: రెండు రోజుల కిందట హైదరాబాద్‌లో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు యత్నించిన ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగి బొమ్మకంటి అవినాష్(28) చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు. స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామంలోని బొమ్మకంటి రమ్య- రవీందర్ దంపతుల చిన్న కొడుకు అవినాష్ కొంత కాలంగా హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు సంస్థలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తూ అక్కడే నివసిస్తుండేవాడు. రెండు రోజుల కిందట పురుగుల మందు తాగి ఆత్మహత్యకు యత్నించాడు. గమనించిన అక్కడి చుట్టు పక్కల వారు ఆసుపత్రికి తరలించి ఎల్లారెడ్డిపేటలోని తల్లిదండ్రులకు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు హైదరాబాద్‌కు చేరుకున్నారు. రెండు రోజులుగా చికిత్స పొందుతున్న అవినాష్ పరిస్థితి విషమించి గురు వారం చనిపోయాడు. మృతదేహాన్ని స్వగ్రామానికి తరలించి అంత్యక్రియలు నిర్వ హించారు. యువకుడు ప్రేమ వ్యవహారం వల్లే ఆత్మహత్య చేసుకున్నాడని స్థానికంగా చర్చించుకుంటున్నారు. బాధిత కుటుంబాన్ని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు ఆగయ్య, ప్యాక్స్ చైర్మన్ కృష్ణారెడ్డి, మాజీ జడ్పీటీసీ లక్ష్మణ్‌రావు, మాజీ సర్పంచ్ వెంకట్‌రెడ్డి, నాయకులు నర్సయ్య, లక్ష్మారెడ్డి, గౌస్ పరామర్శించారు.

గుర్తు తెలియని వృద్ధురాలి మృతదేహం లభ్యం

ముత్తారం అక్టోబరు 3: మండలంలోని ఖమ్మంపల్లి మానేరు వాగు వద్ద గుర్తుతెలియని వృద్ధురాలి మృతదేహం కొట్టుకు వచ్చింది. గ్రామపంచాయతీ సెక్రెటరీ ఇచ్చిన సమాచాం మేరకు ఎస్సై గోపతి నరేష్ తన సిబ్బందితో కలిసి సంఘటన స్థలం వద్దకు వెళ్లి మృతదేహాన్ని పరిశీలించారు. వృద్ధురాలి వయసు 50 నుంచి 65 సంవత్సరాల ఉంటుందని, పూర్తిగా కుళ్లిన స్థితిలో ఉండి ఒంటిపై ఎర్ర చీర, ఎర్ర జాకెట్టు ధరించి ఉందని, మృతదేహం గుర్తు పట్టలేకుండా ఉందన్నారు. పంచాయతీ సెక్రెటరీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్సై తెలిపారు.

గోదావరిఖనిలో సివిల్ సప్లయిస్ టాస్క్‌ఫోర్స్ దాడులు

- రేషన్ బియ్యం తరలిస్తున్న వ్యాన్ పట్టివేత

- 40క్వింటాళ్ల బియ్యం స్వాధీనం

- 'ఆంధ్రజ్యోతి' కథనానికి స్పందన

కోల్‌సిటీ, అక్టోబరు 3: 'దర్జాగా రేషన్ బియ్యం దందా' శీర్షికన 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురితమైన కథనంపై పౌర సరఫరాలశాఖ స్పందించింది. గురువారం పౌర సరఫరాల శాఖ రాష్ట్ర టాస్క్‌ఫోర్స్ అధికారులు గోదావరిఖనిలో దాడులు నిర్వహించారు. గోదావరిఖనిలో రేషన్ బియ్యం దందా చేస్తున్న కింగ్‌పిన్‌పై ఫోకస్ పెట్టారు. సివిల్ సప్లై టాస్క్‌ఫోర్స్ ఓఎస్‌డీ ప్రభాకర్, ఇన్‌స్పెక్టర్ లక్ష్మారెడ్డిల ఆధ్వర్యంలో బృందం నిఘా పెట్టిం ది. గురువారం సాయంత్రం గోదావరిఖనిలోని అడ్డగుంటపల్లి రేషన్ బియ్యం అక్రమ రవాణాదారుల గోడౌన్‌ల నుంచి బియ్యం తరలిస్తుండగా వ్యాన్(టీఎస్22టీఏ1039)ను పట్టుకున్నారు. అందులో 84బస్తాల్లో ఉన్న 40క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని సీజ్ చేశారు. పౌరసరఫరాలశాఖ రామగుండం ఇన్‌స్పెక్టర్ మల్లికార్జున్ ఫిర్యాదు మేరకు గోదావరిఖని వన్‌టౌన్‌లో బియ్యం తరలిస్తున్న పాశం విక్రమ్‌పై కేసు నమోదు చేశారు.

● కాగా గోదావరిఖనిలో సివిల్ సప్లయిస్ టాస్క్‌ఫోర్స్ దాడులు జరు గుతున్నాయనే సమాచారంతో రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోని రేషన్‌షాపులు మూసివేశారు. రేషన్ షాపుల్లో నుంచి నేరుగా అక్రమ రవాణాదారులకు బియ్య రవాణా జరుగుతుందనే సమా చారంతో టాస్క్‌ఫోర్స్ నిఘా పెట్టింది.

నలుగురు దొంగల అరెస్టు

- విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించిన ఏసీపీ క్రిష్ణ

సుల్తానాబాద్, అక్టోబరు 3: కూలీ పనులు చేస్తూ వచ్చే సంపాదన సరిపోవడం లేదని భావించిన కొందరు ముఠాగా ఏర్పడి దొంగతనాలు చేయ డమే వృత్తిగా ఎంచుకున్నారని, ఇందులో నలుగురు దొంగలను అరెస్టు చేసినట్లు పెద్దపల్లి ఏసీపీ గజ్జి కృష్ణ తెలిపారు. సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏసీపీ మాట్లాడారు. దొంగలందరూ మంచిర్యాల జిల్లాకు చెందినవారని, కొన్ని సంవత్సరాల నుంచి వీరు ఆస్తి సంబంధిత నేరాలు చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నారన్నారు. రాత్రివేళలో తాళం వేసి ఉన్న ఇళ్లను, షాపులను ఎంచుకుని వాటి తాళాలు పగులకొట్టి లోపలికి ప్రవేశించి దొంగతనాలు చేస్తున్నారని, వీరిలో గతంలో పలు పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదై ఉన్నాయని, కొందరు జైలుకు కూడా వెళ్లివచ్చారన్నారు. ఇలాంటి దొంగతనాలకు పాల్పడుతున్న నలుగురు దొంగలను అరెస్టు చేసినట్లు ఏసీపీ వివరించారు. అరెస్టయిన వారిలో మంచిర్యాల జిల్లా మందమర్రికి యాపల్‌కు చెందిన పిట్టల సురేందర్, మందమర్రి విద్యానగర్‌కు చెందిన సిలివేరు శంకరయ్య, బెల్లంపల్లి టేకులబస్తీకి చెందిన గోషిక కార్తీక్, మందమర్రి చెత్లాపూర్‌కు చెందిన పసుపులేటి శ్రీనివాస్‌లు ఉన్నారు. వీరి ముఠాలోని గుర్రాల చిన్న భూమయ్య, రాము అనే వ్యక్తులు పరారీలో ఉన్నట్లు ఏసీపీ తెలిపారు. గతనెల 23 అర్ధరాత్రి ప్రాంతంలో సుల్తానాబాద్‌లోని కరీంనగర్ రోడ్డులోగల శాస్త్రినగర్ వద్ద ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల మరమ్మతు కేంద్రంలో ఈ దొంగలు కిటికీ రాడ్స్‌ను కట్ చేసి లోపలికి వెళ్లి 300కిలోల కాపర్ వైర్‌ను ఎత్తుకెళ్లారని తెలిపారు. బాధితుడు గాయం నరేందర్‌రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని తాము దర్యాప్తు చేయగా ఈ దొంగలు పట్టుబడ్డారని చెప్పారు. గురువారం ఉదయం ఇదివరకు దొంగతనం చేసి ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల మరమ్మతు కేంద్రంలో మళ్లీ దొంగతనానికి రాగా పోలీసులు వారిని పట్టుకుని విచారించగా దొంగలు అందరూ పట్టుబడ్డారని తెలిపారు. అయితే చోరీ చేసిన కాపర్ వైర్‌ను కొంత అమ్మి డబ్బులు పంచుకున్నారని, మిగతా కొంత వైర్ వీరి వద్ద ఉంచుకున్నారని, దొంగలు హైదరాబాద్‌లో విక్రయించిన రాము అనే వ్యక్తి వద్ద కూడా రాగి వైర్ రికవరీ చేశా మన్నారు. ఈ దొంగలను పట్టుకోవడంలో కృషి చేసిన పోలీసులతో పాటు సిబ్బందిని ఏసీపీ అభినందించారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఏసీపీ క్రిష్ణ

ఘనంగా ప్రారంభమైన శరన్నవరాత్రోత్సవాలు

● ఆకట్టుకున్న శోభాయాత్రలు

జగిత్యాల క్రైం, అక్టోబరు 3 : జిల్లా కేంద్రంలో దుర్గాదేవి శరన్నవరాత్రోత్సవాలు గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. నవదుర్గ, కనకదుర్గ, జయదుర్గ, దుర్గా భవానితో పాటు పలు సేవాసమితిల ఆధ్వర్యంలో అలకరించిన ప్రత్యేక వాహనాల్లో దుర్గాదేవి విగ్రహాలను పట్టణంలో పురవీధుల గుండా శోభాయా త్రలు నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు దేవి వేషాధరణలో ఆకట్టుకు న్నారు. దుర్గాదేవిల శోభాయాత్రలకు పట్టణంలో పటుచోట్ల మహిళలు మంగ లహారతులతో స్వాగతం పలికారు. యువకులు డప్పు, చప్పుల మధ్య దేవి విగ్రహాలను ఊరేగింపుగా తీసుకవెళ్లి ప్రత్యేకంగా అలంకరించిన మండపాల్లో వేద బ్రాహ్మణుల మంత్రోచ్చారణల మధ్య ప్రతిష్టించారు. భక్తులు మొదటి రోజు అమ్మవారి ఎదుట కుంకుమపూజలు నిర్వహించారు. భక్తులు దుర్గాదేవి మాల ధరించి వేడుకల్లో పాల్గొన్నారు. అలాగే జిల్లా కేంద్రంలో అరవిందనగర్, విద్యానగర్, పోచమ్మవాడ తదితర ప్రాంతాల్లో దుర్గాదేవి భక్తులకు పలు రూపాల్లో దర్శనమిచ్చారు. యువకులు పోత రాజుల వేషాదారణలు సందడి చేశారు.

ఘనంగా ప్రారంభమైె నవరాత్రి ఉత్సవాలు

- ప్రత్యేక పూజలలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్

మెట్‌పల్లి టౌన్, అక్టోబరు 3 : పట్టణంలో శరన్నవరాత్రోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. పట్టణంలోని వివిధ దేవాలయాలతో పాటు పలు ప్రాంతాలలో దుర్గాదేవి విగ్రహాలను ప్రతిష్ఠాపన చేసి ప్రత్యేక పూజలను అందించారు. పట్టణంలోని చెన్నకేశవ స్వామి దేవాలయంలో శరన్నవరాత్రోత్సవాలలో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపలశ్ వైస్ చైర్మన్ చంద్రశేఖర్ రావు, మహాజన్ నర్సింహులు, గోరుమంతులు సురేందర్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

మల్యాల: మండలంలో దుర్గాదేవి నవరాత్రోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. తొమ్మిది రోజుల పాటు భక్తులతో పూజలందుకునే దుర్గామాత విగ్రహాలను మల్యాలతో పాటు ముత్యంపేట, కొండగట్టు, తాటిపెల్లి, రామన్నపేట, రాంపూర్, మ్యాడంపెల్లి తదితర గ్రామాలలోని ఆలయాలు, ముఖ్య కూడళ్లలో పూజాకార్యక్రమాలు నిర్వహించి ప్రతిష్ఠించారు. దేవి విగ్రహాలను డప్పు చప్పుల్లు, మహిళల కోలాటాలు, ఒగ్గుకళాకారుల విన్యాసాల మధ్య ఊరేగింపుగా తీసుకువచ్చారు. భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు.

పెగడపల్లి: పెగడపల్లి మండలంలో గురువారం దుర్గా శరన్నవరాత్రోత్సవాలు ఘనంగా ప్రారంబమయ్యాయి. తొమ్మిది రోజుల పాటు పూజలందుకుని పదో రోజైన విజయదశమి పండుగ రోజున నిమజ్జనం చేయనున్న దుర్గామాత విగ్రహాలను అందంగా అలంకరించిన మండపాలలో పూజలు నిర్వహించి ప్రతిష్టించారు. పెగడపల్లి స్వయంభూ శ్రీరాజన్న ఆలయంలో ప్రతిష్ఠించిన కార్యక్రమంలో ఆలయకమిటీ సభ్యులతో పాటు భవానీ దీక్షాపరులు, భక్తులు పాల్గొన్నారు.

కోరుట్ల : పట్టణంలోని ఆయా దేవాలయాలతో పాటు వివిధ వివిధ ప్రాంతాలలో శరన్నవరాత్రోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. పట్టణంలోని అష్ట లక్ష్మి, కోటి నవదుర్గ, వెంకటేశ్వర, సరస్వతి, తిశక్త, దుర్గాదేవి దేవాలయలతో పాటు పట్టణం కాల్వగడ్డ, కల్లూర్ రోడ్డులో నిర్వహిస్తున్న నవరాత్రి ఉత్సవాలలో దుర్గా మాతలను ప్రతిష్ఠాపన చేసి ప్రత్యేక పూజలను నిర్వహించారు. పలు మండపాల వద్ద అమ్మవారు శైలపుత్రి అవతారంలో భక్తులకు దర్శనం ఇవ్వగా స్వామి వారు సూర్య ప్రభ వాహనంపై దర్శనంను అందించారు. మండపాలకు తరలించే దుర్గాదేవి విగ్రహాలకు మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. సూర్యప్రభ వాహనంపై స్వామి వారు భక్తులకు దర్శనం కొరకు దేవాలయ నిర్వహకులు పల్లకి సేవ నిర్విహించంగా మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో దేవాలయ నిర్వహకులు, అమ్మవారి మాల దారులు, మహిళలు పాల్గొన్నారు.

●మండలంలోని అన్ని గ్రామాలలో దుర్గా శరన్నవరాత్రోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. నవరాత్రి ఉత్సవాలకు ఏర్పాటు చేసిన మండపాలలో దుర్గాదేవి విగ్రహాలను ప్రతిష్ఠాపన చేసి ప్రత్యేక పూజలను అందించారు. ఆయా కార్యక్రమాలలో గ్రామస్థులు పాల్గొన్నారు.

మల్లాపూర్ : మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో గురువారం దేవి శరన్న రాత్రులు భక్తి శ్రద్ధలతో ప్రారంభమయ్యాయి. గ్రామాల్లో ఏర్పాటు చేసిన మండపాలకు అమ్మవారిని తీసుకొస్తుండగా మహిళలు మంగళహరతులతో స్వాగతం పలికారు. శోభయాత్రగా అమ్మవారిని మండపాలకు తీసుకొచ్చి ఏర్పాటు చేశారు. మల్లాపూర్ వాసవి మాత ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రారంభమైన వేడుకల్లో వైశ్య సంఘం అధ్యక్షుడు శివ శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

గొల్లపెల్లి : మండలంలోని పలు గ్రామాల్లో గురువారం దేవి శరన్న రాత్రులు భక్తి శ్రద్ధలతో ప్రారంభమయ్యాయి. దుర్గా శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా మొదటి రోజు దుర్గామాత భక్తులకు శైలిపుత్రి అలంకరణలో దర్శన మిచ్చింది. భవాని దీక్షా స్వాములు దుర్గా మాత దీక్షలు స్వీకరించి ప్రత్యేకించిన వాహనాల్లో దుర్గామాత ఉత్సవ మూర్తులను ఉంచి గ్రామాల్లో శోభయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి దుర్గాదేవికి పూజలు చేశారు.

కొడిమ్యాల : విజయ దశమి దసరా వేడుకల్లో భాగంగా శరన్నవరాత్రోత్సవాలు గురువారం ఘనంగా ప్రారంభమైనాయి. కొడిమ్యాల మండలంలోని పలు గ్రామాల్లో దుర్గాదేవిని బాజ భజంత్రీలతో, యువకుల నృత్యాలతో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మండపాల వద్దకు భక్తి శ్రద్దలతో తీసుకవచ్చి ప్రతిష్ఠించారు. మండల కేంద్రంలోని వాగు ఒడ్డున ఉన్న ఆంజనేయస్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన మండపానికి దుర్గాదేవిని తీసుకవచ్చి ప్రత్యేక పూజలు ఆలయ పూజారి భాస్కర్ చేశారు.



ఉత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్



జగిత్యాలలో దుర్గాదేవి శోభాయాత్ర



దేవీ వేషధారణలతో చిన్నారులు, మహిళలు

చెరువులు కబ్జా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

తహసీల్దార్‌కు గ్రామస్థుల వినతి

మెట్‌పల్లి రూరల్, అక్టోబరు, 3 : మండలంలోని ఆత్మకూర్ గ్రామంలోని బొమ్మన కుంట, ఎల్లమ్మకుంట, పెద్దచెరువులను కబ్జా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు అధికారులను కోరారు. గురువారం మెట్‌పల్లి తహసీల్దార్ శ్రీనివాస్‌కు వినతి పత్రం అందజేసి సమస్యను వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని బొమ్మకుంట చెరువు 660 సర్వే నంబర్‌లో 10ఎకరాలు, పెద్దచెరువు 603 సర్వే నంబర్‌లో 102 ఎకరాలు, ఎల్లమ్మకుంట చెరువులోని భూమిని గ్రామంలోని కొందరు అక్రమంగా ట్రాక్టర్ల ద్వారా మట్టి పోస్తూ చదును చేసుకుంటున్నారు. అధికారులు వెంటనే చెరువులను పరిశీలించి కబ్జాకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని అధికారులను కోరామన్నారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో వీడీసీ అధ్యక్షుడు బండ శ్రీనివాస్, నాయకులు శ్రీధర్, దిలీప్‌గౌడ్, చంద్రశేఖర్, చౌటు పల్లి మున్నా, రమేష్, గ్రామస్థులు పాల్గొన్నారు.

విధులను సక్రమంగా నిర్వహించాలి

● ఐసీడీఎస్ జిల్లా అధికారి నరేష్

మల్లాపూర్, అక్టోబరు, 3 : గ్రామాల్లోని అంగన్‌వాడీ టీచర్లు విధుల పట్ల నిర్లక్ష్యం చేయకుండా సక్రమంగా నిర్వహించాలని ఐసీడీఎస్ జిల్లా అధికారి నరేష్ సూచించారు. గురువారం మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాలను సీడీపీవో మణెమ్మలు పరిశీలించారు. మండలంలోని గుండంపల్లి, సాతారం గ్రామాల్లోని కేంద్రాలను జిల్లా అధికారి, వాల్గొండ, ధాంరాజుపల్లి గ్రామాల్లోని కేంద్రా లను పరిశీలించారు. ప్రభుత్వం అందజేస్తున్న పోషక పదార్థలను మహిళలు, గర్భిణిలు, చిన్నారులకు తప్పకుండా పంపిణీ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

సత్యాగ్రహ దీక్ష విజయవంతం చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

మెట్‌పల్లి టౌన్, అక్టోబరు 3 : బీసీల కులగణను చేసి స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్ల్ కల్పించాలని డిమాండు చేస్తూ ఈ నెల 9 నుంచి మెట్‌పల్లి పట్టణంలో నిర్వహించు సత్యగ్రహా దీక్షను విజయవంతం చేయ్యాలని బీసీ సంఘ జేఏసీ నాయకులు పుప్పాల లింబాద్రి, తుల రాజేందర్, రాంబాబు, మాజీ ఎంపీపీలు తోగిటి అంజయ్య, గురుజల రాజిరెడ్డి కొరారు. పట్టణంలో ఏర్పాటు చేసి సమా వేశంలో వారు మాట్లాడారు. సత్యగ్రహా దీక్షలో అధిక శాతం బీసీలు పాల్గొన్ని విజయవంతం చెయాలని కొరారు. ఈ సమావేశంలో బీసీ సంఘ నా యకులు నల్ల వెంకటేశ్వర్ల్ బొడ్డ రమేష్, వెంకటస్వామి రమేష్ యాదవ్, దావనపల్లి రాజారాం, మొరుపు గంగాధర్ పాల్గొన్నారు.

ధర్మపురిలో రెండో రోజు బతుకమ్మ ఉత్సవాలు



ధర్మపురిలో బతుకమ్మ ఆట ఆడుతున్న మహిళలు

ధర్మపురి, అక్టోబరు 3: ధర్మపురి క్షేత్రంలో బతుకమ్మ ఉత్సవాలు రెండవ రోజు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాల్లో భాగంగా క్షేత్రంలోని వివిధ వీధుల్లో, గోదావరి నది వద్ద అనేక మంది మహిళలు, యువతులు, చిన్నపిల్లలు రక రకాల పూలతో పేర్చి, అందంగా అలంకరణ చేసిన బతుకమ్మలను ఒక చోట ఉంచారు. అనంతరం మహిళలు, యవతులు, చిన్న పిల్లలు సాంప్రదాయ రీతిలో తెలంగాణ జానపద, బతుకమ్మ, గౌరీ దేవి పాటలు పాడుతూ ఆటలు ఆడారు. రాత్రి వేళలో బతుకమ్మలను వాడలో ఏర్పాటు చేసిన గుంతలు, కోనేరు, గోదావరి నదిలో నిమజ్జనం చేశారు.

అలాగే మండలంలోని అనేక గ్రామాల్లో బతుకమ్మ ఉత్సవాలు నిర్వహించారు.

అభివృద్ధి కోసమే రాజకీయాల్లోకి వచ్చా..!

కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్

మెట్‌పల్లి రూరల్, అక్టోబరు, 3 : నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడం కోసమే రాజకీయాలకు వచ్చానని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు. బీఆర్‌ఎస్ రాజ్యసభ ఎంపీ నిధులు ద్వారా మంజూరైన వాటిని గురువారం మండలంలోని రంగరావు పేట గ్రామంలోని ప్రాథ మిక పాఠశాల కంపౌండ్ వాల్, మేడిపల్లి గ్రామంలోని శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయ ఆవరణలో మినీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి, వేంపేట గ్రామంలో ఓపెన్ జిమ్‌ల ఏర్పాటుకు ప్రొసీడింగ్ పత్రాలు అందజేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయ స్వలా భాలకు ప్రభుత్వ నిధులను తమ స్వంతానికి వాడుకోవడం కాంగ్రెస్ ప్రభుత్వం తీరు, కానీ బీఆర్‌ఎస్ ఎప్పుడు ప్రజల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తుందన్నారు. నియోజక వర్గంలోని సమస్యల పరిష్కారం, అభివృద్ధి, ప్రజల కోసం నిరంతరం కృషి చేయడమే లక్ష్యంగా రాజకీయాలకు వచ్చానన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మారు సాయిరెడ్డి, మాజీ ఎంపీటీసీ పుల్ల చంద్రశేఖర్‌గౌడ్, మాజీ సర్పంచులు బద్దం శేఖర్ రెడ్డి, పీసు తిరుపతిరెడ్డి, నాయకులు నల్ల తిరుపతిరెడ్డి, పుల చంద్రయ్య, కార్యదర్శి అశోక్‌గౌడ్, కళ్యాన్, పాల్గొన్నారు.



మేడిపల్లిలో ప్రొసీడింగ్ అందజేస్తున్న కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్

రోడ్లు, కల్వర్టుల మరమ్మతులకు రూ.10 లక్షలు మంజూరు

కథలాపూర్, అక్టోబరు 3 : గత ఆగస్టులో కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న రోడ్లు, కల్వర్టుల మరమ్మ తులకు ప్రకృతి విపత్తుల కింద రు. 10 లక్షలు మంజూరైనట్లు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అజీం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అజీం తెలిపారు. భూషణరావుపేట నుంచి ఆత్మకూర్‌కు రు. 1.00 లక్షలు, పోతారం - కలికోట రు. 79 వేలు, చింతకుంట ఆర్అండ్‌బీ రోడ్డు నుంచి వ్యవసాయ పొలాలకు రు. 1.20 లక్షలు, సిరికొండ - కోనరావుపేట రు. 90 వేలు, కథలాపూర్ నుంచి చింతకుంట హన్మాన్ ఆలయం దాకా రు. 60 వేలు, తక్కళ్ళపల్లి-గుంలాపూర్ రు. 2.39 లక్షలు, తక్కళ్ళపల్లి - గుంలాపూర్ కల్వర్టుకు రు. 60 వేలు, సిరికొండ - కొండ్రికర్ల రోడ్లుకుం. 60 వేలు, తుర్తి నుంచి రుద్రంగి రు. 1.62 వేల చొప్పున నిధులు మంజూరైనట్లు తెలిపారు. నిధుల మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

మండల పంచాయతీ అధికారి బదిలీ

కొడిమ్యాల, అక్టోబరు 3 : కొడిమ్యాలలో విధులు నిర్వహించిన మండల పంచాయతీ అధికారి వాస విని బదిలీ చేస్తు కలెక్టర్ గురువారం ఉత్తర్వులు జారీ చేసినట్లు ఎంపీడీవో స్వరూప తెలిపారు. కొడిమ్యాల ఎంపీవో జగిత్యాలకు బదిలీ అయినట్లు ఎంపీడీవో తెలిపారు. జగిత్యాలలో విదులు నిర్వహిస్తున్న ఎంపీవో సలీం కొడిమ్యాలకు బదిలీ అయినట్లు తెలిపారు.

మంత్రికి ఆది శ్రీనివాస్ పరామర్శ

వేములవాడ, అక్టోబరు 3: రాష్ట నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డిని వేములవాడ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పరామర్శించారు. ఉత్తమ్‌కుమార్ రెడ్డి తండ్రి పురుషోత్తం రెడ్డి ఇటీవల మరణిం చగా గురువారం నాడు ఆది శ్రీనివాస్ ఉత్తమ్ కుమార్ రెడ్డి నివాసానికి వెళ్లి పురుషోత్తంరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. పురుషోత్తంరెడ్డి మృతిపై ప్రగాఢ సంతాపం తెలిపారు.

రైస్ మిల్లర్ల సమస్యలు పరిష్కరించాలి

ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌కు రైస్‌మిల్లర్ల వినతి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్

జగిత్యాల, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి): ప్రస్తుత సీజన్‌లో ధాన్యం సేకరణ, సీఎంఆర్ చెల్లింపుల సందర్భంగా రైస్ మిల్లర్లకు ఎదురయ్యే సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎమ్మె ల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌కు పలువురు బాయిల్డ్ రైస్ మిల్లర్ల సంఘం నాయకులు వినతిపత్రం సమర్పించారు. గురువారం పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిసి సమస్యలను విన్నవించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న సన్నవడ్లకు అదనంగా రూ. 500 బోనస్, సన్నబియ్యం పంపిణీ అభినందనీయ మన్నారు. 2024-25 వానాకాలం సీజన్‌లో సీఎంఆర్ ధాన్యం సేకరణ విషయంలో రైస్ మిల్లర్లకు ఎదురయ్యే సమస్యలు త్వరితగతిన పరిష్కారం చేయాలని కోరారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే ప్రభుత్వం దృష్టికి రైస్ మిల్లర్ల సమస్యలను తీసుకవెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా పారాబాయిల్డ్ రైస్ మిలర్ల సంఘం అధ్యక్షుడు నవీన్ రావు, నాయకులు చెన్న కేశవ్, శ్రీనివాస్ రావు, మధు, సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమం ప్రధాన లక్ష్యం

జగిత్యాల అర్బన్: అభివృద్ధి, సంక్షేమమే తన ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. పట్టణంలోని పొన్నాల గార్డెన్ లో గురువారం కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం కృషి చేస్తుం దని, జగిత్యాల అర్బన్ కాలనీలో మురికి కాలు వల నిర్మాణం, నీటి సరఫరా పనులు నెల రోజుల్లో పూర్తవుతాయని, ఆ పనులు పూర్తి కాగానే లబ్ధిదారులు తమకు కేటాయించిన ఇళ్లలో ఉండ వచ్చన్నారు. మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి, వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు జయశ్రీ, నవీన్, లావణ్య, పద్మ, అనిల్, నవీన్, రాజ్ కుమార్ పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుంది

ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

బీర్‌పూర్, అక్టోబర్ 3: క్రీడాలతో మానసిక ఉల్లాసం పెరుగడంతో పాటు స్నేహభావం కలుగుతుందని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. గురువారం బీర్‌పూర్ మండలంలోని నర్సింహులపల్లి గ్రామంలో విలేజ్ టూ విలేజ్ స్మారక క్రికెట్ టోర్నమెంట్‌ను గ్రామానికి చెందిన యువకులు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అధితులుగా ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, ఎమ్మెల్సీ టీ. జీవన్‌రెడ్డి పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ మాట్లాడుతూ యువకుల జ్ఞాపకార్థం స్మారక క్రికెట్ టోర్న మెంట్ నిర్వ హించడం అభినందనీయమన్నారు. రాష్ట్రప్రభుత్వం క్రీడాలు, క్రీడాకారుల అభివృద్ధికి కృషి చేయటం అభినందనీయమని, రాష్ట్రంలో స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తానని సీఎం హామీ ఇచ్చారని గుర్తు చేశారు. అత్యాధునిక క్రీడా మైదానాలు, వసతుల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. గల్ఫ్ కార్మికులకు అండగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉందని తెలిపారు. ఎమ్మెల్సీ మాట్లాడుతూ బీర్‌పూర్ మండల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానన్నారు. బీర్‌పూర్ లక్ష్మీ నరసింహా స్వామి ఆలయానికి నిధులు మంజూరి చేయటం జరిగిందని పను లు కూడా త్వరలో ప్రారంభం అవుతాయన్నారు. అనంతరం బీర్‌పూర్ మండల కేంద్రంలోని ఎస్సారెస్పీ కెనాల్‌పై నిర్మించిన బ్రిడ్జీ ఇటివల సైడు గోడ కూలి కృంగడంతో రాకాపోకలు నిలిపివేశారు. మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే బ్రిడ్జిని స్థానిక నాయకులతో కలిసి పరిశీలించి కలెక్టర్, సంబందిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పరిస్థితిని వివరించారు. ప్రజాలకు ఇబ్బంది కలుగకుండా తక్షణమే మరమ్మతు పనులు ప్రారంభమయ్యేలా చూస్తానని ప్రజలకుహామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కేడీసీసీ జిల్లా మెంబర్ ముప్పాల రాంచందర్ రావ్, మాజీ ఎంపీపీ మసర్తి రమేష్, మాజీ సర్పంచ్‌లు మహిపాల్ రెడ్డి, పర్వతం రమేష్, ప్రభాకర్, మారుతి, ప్రభాకర్, మాజీ ఎంపీటీసలు రమ రమేష్, సృజన సుశీన్, నాయకులు పాల్గొన్నారు.



టోర్నమెంట్ ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే

ఎస్‌జీఎఫ్ పోటీలకు మోడల్ స్కూల్ విద్యార్థులు

కొడిమ్యాల, అక్టోబరు 3 : ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఎస్‌జీఎఫ్ పోటీలకు మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌కు చెందిన ఐదుగురు విద్యార్థులు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ బి. లావణ్య, పీడీ అనూప్‌రెడ్డి గురువారం తెలిపారు. వాలీబాల్ 17ఏళ్ల విభాగంలో ఆరెల్లి శ్రీతేజ, ఖోఖో 17 ఏళ్ల విభాగంలో గుడిపెల్లి ధనుష్, ఖోఖో 14 ఏళ్ల విభాగంలో గుడిపెల్లి విష్ణువర్ధన్, వాలీబాల్ 14 ఏళ్ల విభాగంలో చిట్టిపెల్లి లోకేష్, క్రికెట్ 14 ఏళ్ల విభా గంలో ఎం.డీ. ఇబ్రహీం ఎంపికైనట్లు వారు తెలిపారు. ఎంపికైన క్రీడాకారులను ప్రిన్సిపాల్, పీడీ, ఉపాధ్యాయులు అభినందించారు.

డీఎండీ యూత్ మిత్రుల ఔదార్యం

ధర్మపురి, అక్టోబరు 3 : ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నారవేణి మల్లిఖార్జున్‌కు డీఎండీ మిత్రులు గురువారం రూ. 36,000 సాయం అందించారు. గత నెల 15న జగిత్యాల మండలంలోని పొలాస వద్ద రోడ్డు ప్రమాదంలో గాయపడిన మల్లి ఖార్జున్‌ను చికిత్స నిమిత్తం కరీంనగర్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న సభ్యులు సాయం అందించి ఆదుకున్నారు. సభ్యులు ఒజ్జల లక్ష్మణ్, రవి పలువురు అభినందించారు.

ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్‌కు ఆహ్వానం

గొల్లపెల్లి అక్టోబరు 3 : మండలంలోని శ్రీరాముల పల్లె శ్రీదుర్గా భవాని, శ్రీ భక్తామార్కండేయ ఆలయాల్లో నిర్వహించనున్న శరన్నవరాత్రోత్సవాలకు రావాలని ధర్మపురి క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వవిప్, ఎమ్మెల్యే అడ్లూరిలక్ష్మణ్ కుమార్ ఏఎంసీ వైస్ చైర్మన్ పురపాటి రాజిరెడ్డి గురువారం ఆహ్వాన పత్రికను అందజేశారు. నాయకులు లంబ లక్ష్మణ్, నేరేళ్ల రాజిరెడ్డి, గడ్డం తిరుపతి రెడ్డి పాల్గొన్నారు.

ఎస్పీని కలిసిన ప్రేమ వివాహ బాధితుడు

జగిత్యాల క్రైం, అక్టోబరు 3 : మెట్‌పల్లి పట్టణానికి చెందిన ఓ ప్రేమ జంట గత నెల 29న ప్రేమ వివాహం చేసుకున్నారు. దీంతో అమ్మాయి తల్లి దండ్రులు ఈ నెల 1న మెట్‌పెల్లి పోలీసులకు ఫిర్యాదు చేయగా కౌన్సెలింగ్ అనంతరం యువతిని జిల్లా కేం ద్రంలోని సఖీ కేంద్రానికి తరలించారు. గురువారం యువకుడితో పాటు తల్లిదండ్రులు ఎస్పీ అశోక్ కుమార్‌ను కలిసి తమ గోడును వెల్లబోసుకున్నారు. యువతి మేజర్ కావడంతో ఇద్దరం ఇష్టపడి వివాహం చేసుకున్నామని బాధితుడు ఎస్పీకి వివరించాడు. సఖీ కేంద్రంలో ఉన్న యువతి విచారణ అనంతరం నిర్ణయం తీసుకోనున్నట్లు ఎస్పీ వివరించినట్లు తెలిసింది.

రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీలకు ఎంపిక

జగిత్యాల క్రైం, అక్టోబరు 3 : రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీలకు జగిత్యాల విద్యార్థులు ఎంపికైె నట్లు జగిత్యాల బాక్సింగ్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు మహేందర్, శ్రీనివాస్‌లు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 5,6 తేదీలలో షేక్‌పేటలో ఉన్న మున్సిపల్ స్పోర్ట్ కాంప్లెక్స్‌లో జిల్లా విద్యార్థులు ప్రాతినిత్యం వహించనున్నట్లు వివరిం చారు. పోటీలకు జిల్లాకు చెందిన దుగ్యాల రాఘవ్, సాకేత్, వరుణ్, అమాన్ పాష, సాయిమణి, స్వరాలి, మనస్వి, హంసిక, రాంచరణ్, శివ, తేజస్విని, జహిద్‌లు ఎంపికైనట్లు పేర్కొన్నారు.

ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులను అసోసియేషన్ సభ్యులు సాగర్, అరుణ్, మహిపాల్, నరేష్, కోచ్‌లు వంశీ కృష్ణ, రామకృష్ణలు అభినందించారు.

డిజిటల్ కార్డు జారీపై సర్వే

కోరుట్ల రూరల్, అక్టోబరు 3 : ప్రతి కుటుంబానికి ఫ్యామిలీ డిజిటల్ కార్డు జారీ చేస్తామని మండ లంలోని సర్పరాజుపూర్‌లో అధికారులు సర్వే నిర్వ హించారు. గురువారం ఎంపీడీవో రామకృష్ణ తహ సీల్దార్ కిషన్ ఆధ్వర్యంలో అధికారులు సర్వేను నిర్వహించారు. అర్హులైన వారందరికి ఒకే కార్డు ద్వారా సంక్షేమ పలాలు పొందే విధంగా ఫ్యామిలీ డిజిటల్ కార్డులు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో కృపాకర్‌లతో పాటు మండల స్థాయి అధికారులు సర్వే టీం సభ్యులు పాల్గొన్నారు.

ఆలయ భూముల ఆక్రమణపై ఎంపీకి ఫిర్యాదు

కథలాపూర్, అక్టోబరు 3 : మండలంలోని తక్కళపల్లిలో భోగేశ్వరస్వామి ఆలయ భూములు అక్రమణకు గురయ్యాయని వాటిని కబ్జాదారుల నుంచి కాపాడాలని ఎంపీ బండి సంజయ్‌కుమార్‌కు గురువారం వీడీసీ సభ్యులు ఫిర్యాదు చేశారు. ప్రజలు ఇచ్చిన విరాళ భూములు దాదాపు ఐదు ఎకరాల మేర పూజారి రాజయ్య అనే వ్యక్తి మరో వ్యక్తికి విక్రయించుకున్నాడని పేర్కొన్నారు. కబ్జాదారుల చెర లోంచి విడిపించి న్యాయం చేయాలని కోరారు. ఈ సందర్భంగా మిట్లపల్లి జయపాల్‌రెడ్డి, బద్దెనపల్లి మోహన్, పంది శ్రీకాంత్, రంగు గంగారాం, మల్లయ్య ఉన్నారు.

కార్మికులకు దుస్తుల పంపిణీ

మెట్‌పల్లి టౌన్, అక్టోబరు 3 : పారిశుధ్య కార్మికులు చేస్తున్న సేవలను గుర్తించి దసరా పర్వదినం రోజు నూతన దుస్తులు వెసుకోవాలని కొరుతూ పట్టణంలోని 26వ వార్డు కౌన్సిలర్ చర్లపల్లి లక్ష్మి - రాజేశ్వర్ గౌడ్ దుస్తులను పంపిణీ చేశారు. లంక శ్రీకాంత్, ఉల్లెందుల మోగులవ్వ, లోకిని గంగ పోచయ్య, బాల్క రాజనర్సయ్య, చిట్యాల రమేష్‌లకు కౌన్సిలర్ దుస్తులను అందించారు.

మద్యానికి బానిసై బలవన్మరణం

గొల్లపెల్లి అక్టోబర్ 3 : మండలంలోని బీబీరాజ్ పల్లె గ్రామంలో రాగల్ల నరేష్ (43) మద్యానికి బానిసై గురువారం ఇంట్లో ఎవరు లేని సమయం లో బలవన్మరణానికి పాల్పడ్డాడు. ఎస్సై చిర్ర సతీష్ కుమార్ తెలిపిన వివరాల మేరకు.. నిరుపేద కుటుంబానికి చెందిన నరేష్ కూలి పని చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఆర్థిక ఇబ్బందులు భరించలేక మద్యానికి బానిసయ్యాడు. ఈ క్రమంలో జీవితం మీద విరక్తి చెంది మద్యం మత్తులో ఇంట్లో ఉరేసుకున్నాడు. మృతుడికి భార్య పద్మ, ఇద్దరు కుమారులు ఉన్నారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొ న్నారు.

వరకట్నం వేధింపుల కేసులో ఒకరి అరెస్టు

జగిత్యాల క్రైం, అక్టోబరు 3 : జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఎలుకబావి వాడకు చెందిన రాపెల్లి సౌమ్య(26) అనే వివాహిత గత మంగళవారం వరకట్నం వేధింపులు తాళలేక ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన విషయం పాఠకులకు తెలిసిందే. ఈ కేసులో మృతురాలి భర్త రాజేష్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు జగిత్యాల డీఎస్పీ రఘ చందర్ పేర్కొన్నారు.